
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 31-12-2025 పేజీ :16






# ముక్కోటి శోభ



## కోతల వంకతో ఆసుపత్రుల దోపిడీ

- -- ప్రైవేట్ మేటర్నిటీ ఆసుపత్రుల కాసుల కక్కుర్తి
- --ఆడిందే ఆట పాడిందే పాటగా నిర్వాహకుల వ్యవహారశైలి
- --ఒక్కొక్క పేషెంట్ వద్ద వేల రూపాయలు వసూళ్లు
- --అడ్వాన్స్ కట్టు! ఆపరేషన్ స్టార్ట్ చేస్తాం!




10

## జిల్లా పరిధిలో చైనా మంజా

## పూర్తిగా నిషేధం

- సంక్రాంతి నేపథ్యంలో చైనా మంజాపై ప్రత్యేక తనిఖీలు
- ఇప్పటివరకు జిల్లాలో ఐదు కేసులు నమోదు
- వన్ టౌన్ పరిధిలో చైనా మాం జా అమ్మిన ఒకరి రిమాండ్
- నిబంధనలకు విరుద్ధంగా విక్ర యించినా, వినియోగించినా చ ర్యలు తప్పవని హెచ్చరిక

07





# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**మామడ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలోని శ్రీ గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తుల ఆలయాలకు రావడంతో ఆలయం నిర్వాహకులు భక్తులకు ఆలయంలో దర్శనానికి ప్రవేశం కోసం ఉత్తర దిశ నుంచి ఆలయంలో కి ప్రవేశించ డానికి ఏర్పాట్లను చేశారు. హనుమాన్ స్వాములు ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తిశ్రద్ధలతో శ్రీ వీర హనుమాన్ మందిరంలో పూజలు నిర్వహించారు. హనుమాన్ మందిర ప్రాంగణమంతా శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేకం, సింధూర అలంకరణ హనుమాన్ చాలీసా,దండకం, శ్రీ ఆంజనేయ స్వామి శతనామావళి పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. రేపు అనగా 31 డిసెంబర్ బుధవారము రోజున హనుమాన్ మాల స్వీకరించిన స్వాములు మాల విరమణ కొరకు కొండగట్టు బయలుదేరుతున్నట్లు తెలియజేశారు, శ్రీ హనుమాన్ దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో సన్నిధానం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురు స్వామి గంగన్న పేర్కొన్నారు.

## ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని గ్రామంలో అష్ట భుజ వేణుగోపాలస్వామి పల్లకి సేవ

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ అష్టభుజ వేణుగోపాల స్వామి ఆలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం 5 గంటల నుండి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. స్వామివారికి పంచామృతంతో అభిషేకాలు, షోడశ ఉపచార పూజలు, అలంకరణ, పల్లకి సేవ గావించి తదనంతరం భక్తులకు స్వామివారి దివ్య దర్శన భాగ్యాన్ని ఉత్తర ద్వారం గుండా వచ్చి స్వామి దివ్యమంగళ స్వరూప భాగ్యాన్ని కల్పించారు.ఈ ఉత్తర ద్వార దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల దర్శనం కోసం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామి వారి పల్లకి సేవను నిర్వహించారు.ఈ పల్లకి సేవలో గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, నాయకులు అద్వాల రమేష్, గుడ్ల రంజిత్, ఉప సర్పంచ్ లక్కుల వర్ధ రవి, వార్డు సభ్యులు, వీడీసీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు రవికిరణ్, గణేష్, శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్, స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని, ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, స్వయం సహాయక సంఘాలకు నూతన తరహా రుణాలు అందించడం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బ్యాంకర్లకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ సంవత్సరం సెప్టెంబర్ 2025 మాసాంతం వరకు ప్రాధాన్యత రంగాల అడ్వాన్సుల కింద రూ. 4508.78 కోట్లు, వ్యవసాయ రంగం అడ్వాన్సుల కింద రూ. 3347.65 కోట్లు ఉన్నయని అన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంపై ప్రజలకు, రైతులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులు, వీధి వ్యాపారులకు బ్యాంకులు అధికంగా ఆర్థిక సహాయం అందించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. పీఎం ఈజీపి (PMEGP), పీఎం ఎఫ్ఎంఈ (PMFME), పీఎం విశ్వకర్మ వంటి పథకాల పురోగతిపై అధికారులతో సమీక్షిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో కొత్త తరహా లోన్లు ఇవ్వాలని, అలాగే మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్ ఎచ్ జి ఎస్ ) వినూత్నమైన నూతన ఆవిష్కరణ ప్రాజెక్టుల కోసం రుణాలు మంజూరు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్.బి.ఐ ఏ.జి.ఎం గోమతి, ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉత్పల్ కుమార్, నాబార్డ్, వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు వ్యవసాయం సాగుకు సరిపడా యూరియా అందజేయాలి

**పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు**

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని ప్రతి రైతుకు పంట అవసరాలకు సరిపడా యూరియాను తప్పనిసరిగా అందించాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా పంపిణీపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేదని స్పష్టం చేశారు. యాసంగి పంటకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఎరువుల కొరతపై వస్తున్న పుకార్లను రైతులు నమ్మవద్దని సూచించారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోజు వారీగా యూరియా ప్రారంభ, ముగింపు నిల్వల వివరాలను తప్పనిసరిగా నివేదించాలని తెలిపారు. త్వరలోనే అన్ని జిల్లాలలో ఫర్టిలైజర్ బుకింగ్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని, ఇకపై ఉదయం 7 గంటలకు కాకుండా ఉదయం 6 గంటల నుంచే యూరియా అమ్మకాలు ప్రారంభించాలని మంత్రి తెలిపారు.యూరియా కొనుగోలుకు వచ్చే రైతులకు టెంటు, త్రాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. యూరియా పంపిణీకి సంబంధించి సమస్యలు ఎదురైతే రాష్ట్రస్థాయి హెల్ప్‌లైన్ నంబర్ 1800 599 5779 ను సంప్రదించవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొని మాట్లాడుతూ, ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ఈ నెల 22న జిల్లాలో ప్రారంభించామని తెలిపారు. రైతులు, డీలర్లు, వ్యవసాయ అధికారులకు యాప్‌పై వివిధ ప్రసార మాధ్యమాలు, వ్యవసాయ అధికారుల ద్వారా విస్తృత అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 4,673 మంది రైతులకు 12,735 బ్యాగుల యూరియాను విక్రయించామని, యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని తెలిపారు. ఎరువుల నిల్వలు, సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి రైతులకు సజావుగా యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ, జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని స్పష్టం చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న యూరియాను పకడ్బందీగా పంపిణీ చేయాలని సూచించారు. యూరియా కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పుకార్లను నమ్మవద్దని ఆయన అన్నారు.మండల స్థాయి వ్యవసాయ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు యూరియా పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, ఖచ్చితంగా ఉదయం 6 గంటల నుంచే యూరియా అమ్మకాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, జిల్లా సహకార శాఖ అధికారి మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



**బోథ్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** సమాజంలో ఆధ్యాత్మిక భావనను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని బోథ్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అల్లకుండా పోతన్న అన్నారు. మంగళవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని గ్రామ అభివృద్ధి కమిటీ కోశాధికారి రాయపల్లి రమాకాంత్ తో కలిసి శివకేశవ అభిషేకాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు నెమలికొండ సంతోష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో పుణ్యాహవాచనం గణపతి పూజ శుద్ధి హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శుభమస్తు ఆధ్యాత్మిక వేదిక ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమాన్ని ప్రశంసించారు. ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతినిత్యం రెండు గంటలు యాభై ఒక రోజులపాటు ప్రతిరోజు పూజలు కొనసాగేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున తమకు ఈ భాగ్యం కలగడం ఆనందంగా ఉందన్నారు. నిర్వాహకులు చేస్తున్న ప్రయత్నం సామాన్యులకు కూడా అందుబాటులో ఉందని ఇలాగే కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

## సోయా పంటను కొనుగోలు చేయాలని రైతుల ధర్నా



**బోథ్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని కోరమండల్ వద్ద ప్రధాన రహదారిపై మంగళవారం సోయాబీన్ రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సోయాబీన్ పంటను ప్రభుత్వం ఎలాంటి షరతులు విధించకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటను మార్కెట్ కు తీసుకువచ్చి నేటికీ 20 రోజులు కావస్తున్న మార్కెట్లో పట్టించుకున్న నాథుడే లేరని వాపోయారు. అసలే అంతంత మాత్రమే వచ్చిన సోయా దిగుబడులకు తోడు మద్దతు ధరతో కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం ఇలా ఇబ్బంది పెట్టడం బాధాకర మని రైతులు వాపోయారు. కొనుగోళ్ళ పై జిల్లా కలెక్టర్ వచ్చి తమకు స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతులు రోడ్డు పై భీష్మించుకు కూర్చున్నారు. తమకు న్యాయం జరిగేంత వరకు కదిలేది లేదని సుమారు రెండు గంటలకు పైగా ధర్నా చేయడంతో రోడ్డు కు ఇరువైపుల భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న బోథ్ సీఐ గురుస్వామి, ఎస్ఐ శ్రీ సాయి సంఘటన స్థలానికి తన సిబ్బందితో చేరుకొని రైతులను ధర్నా విరమించాలని నచ్చ చెప్పారు. ఎంతకీ రైతులు ససేమిరా అంటూ అక్కడే కొన్ని గంటలపాటు రోడ్డుపై బైఠాయించారు. చేసేదేమీ లేక విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు. స్థానిక ఎమ్మార్వో రైతుల వద్దకు వచ్చి మాట్లాడిన ఫలితం లేకుండా పోయింది. పలు ధపాల చర్చల అనంతరం ఎమ్మార్వో జిల్లాస్థాయి ఉన్నతాధికారులతో ఫోన్లో నేరుగా రైతులతో మాట్లాడించారు. రైతులు ఉన్నతాధికారులతో తమ గోడును న్యాయమైన తమ డిమాండ్లను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మార్కెట్లో కనీసం మౌలిక వసతులు కూడా లేవని, అలాగే తమ సోయలకు రక్షణ లేకుండా పోయిందని గోడు వెల్లబోసుకున్నారు. దీంతో చివరకు ఉన్నతాధికారులు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో శాంతించిన రైతులు ధర్నాను విరమించారు.

## లక్ష్మణ చాంద గ్రామంలో శ్రీ అష్టభుజ వేణుగోపాల స్వామి పల్లకి సేవ



**లక్ష్మణ చాంద, డిసెంబర్ 30 ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ అష్టభుజ వేణుగోపాల స్వామి ఆలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించు కొని మంగళవారం రోజున గ్రామ ప్రధాన వీధుల గుండా పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సూర్యోదయానికి ముందే భక్తులు ఉత్తర ద్వారం గుండా శ్రీవారిని దర్శించు కుంటారు. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా శ్రీవారిని దర్శించుకుంటే మోక్షం పొందుతారని భక్తుల నమ్మకం. స్వామివారి దివ్య మంగళ దర్శన భాగ్యాన్ని పెద్ద ఎత్తున భక్తులు ఉత్తర ద్వారం గుండా వచ్చి దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను సేవించి స్వామివారి కృపకు పాత్రుల య్యారు. ఈ పల్లకి సేవలో గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, నాయకులు బిట్లింగు రజనీకాంత్, సుంకరి సురేష్, సిరిపురం నాగేష్, ఆలయ కమిటీ సభ్యులు రవి కిరణ్, గణేష్, రాజేశ్వర్, శ్రీనివాస్, వి డి సి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి వైకుంఠ ఏకాదశి రోజున చామనపల్లి లోని సీతారామాలయంలో ప్రత్యేక పూజలు

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చామనపల్లి గ్రామంలో గల సీతా రామాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించు కొని మంగళవారం రోజున స్వామివారికి అభిషేకాలు, అలంకరణ, సోడశ ఉపచార పూజలు నిర్వహించారు. తదనంతరం భక్తులకు ఉత్తర ద్వారం గుండా స్వామి వారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను సేవించి స్వామివారి కృపకు పాత్రులైనారు. ఈ పూజా కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ ఐట్ల లక్ష్మి సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి దంపతులతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వి డి సి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి నీ దర్శించు కున్న ఎంపీ జి. నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి)** ముక్కోటి ఏకాదశి సందర్భం గా ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ ఆదిలా బాద్ లోని వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకున్నారు. ఆయన తో నాయకులు బొండ్ల వెంక టస్వామి తదితరులు ఉన్నారు.

## ఉన్నత అధికారుల ఆదేశాలు పాటించని పాఠశాలలపై చర్యలు

### జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టికరణ

**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు రాష్ట్ర విద్యాశాఖ సూచించిన క్యాలెండర్ ప్రకారం పనిచేయాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఇదివరకే విద్యా సంవత్సర ప్రారంభంలో సూచించడం జరిగింది. అయినప్పటికీ ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించక కొన్ని ప్రైవేటు పాఠశాలలు తమ ఇష్టానుసారం పనిచేయుచున్నవని మా దృష్టికి వచ్చింది. కావున అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు ఎప్పటికప్పుడు ఇచ్చిన సమయసారిణి ప్రకారం విద్యాశాఖ క్యాలెండర్ ను అనుసరిస్తూ పాఠశాలలను నడుపవలసిందిగా సూచించడమైనది. కాబట్టి జిల్లా మరియు రాష్ట్ర ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలను అతిక్రమించిన యెడల ఆయా పాఠశాలల గుర్తింపు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి మరోసారి తెలపడమైనది.

## బోథ్ ఆస్తిత్వాన్ని కాపాడు కుంటాం

**బోథ్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** బోథ్ ప్రాంత అభివృద్ధి కోసం మన ఆస్తిత్వం కోసం నిరంతరం పోరాడుతే ఉంటాము బోథ్ ఉద్యమకారులు మంగళవారం తెలిపారు.గత సంవత్సరం ఫైర్ స్టేషన్ కోసం పోరాడిన ఉద్యమకారులపై బోథ్ ప్రాంత యువకులపై కేసులు పెట్టిన విషయం అందరికీ తెలిసిన విషయమే, నేడు అదే కేసు విషయంపై కోర్టుకు హాజరైన ఉద్యమకారులు మాట్లాడుతూ మాపై ఎన్ని కేసులు పెట్టిన బోథ్ ప్రాంత ఆస్తిత్వం కోసం వెనకడుగు వేసేదే లేదని తరలిపోయిన కార్యాలయాలు బోథ్ కేంద్రంలో ఏర్పాటు చెయ్యాలని, అదే విదంగా రెవిన్యూ డివిజన్, ఫైర్ స్టేషన్, లైబ్రరీ, డిగ్రీ కళాశాల, నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తూనే ఉంటామని, ఇప్పుడైనా ప్రాంతా అభివృద్ధి కోసం అందరూ ముందుకు రావాలని ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందని తెలియజేశారు.అదేవిధంగా ఆరోజు మాట ఇచ్చిన విధంగానే అడ్వకేట్ హరీష్ ఇట్టి కేసును త్వరలోనే ముగించే విధంగా తనవంతుగా ప్రయత్నం చేయనున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా అడ్వకేట్ హరీష్ కు ఉద్యమకారులు అభినందనలు తెలియజేశారు.



## హామీని నిలబెట్టుకున్న వార్డుసభ్యులు మస్కాపూర్లో బోరు ఏర్పాటు

**ఖానాపూర్ డిసెంబర్ 30( ప్రజా జ్యోతి ):** రాజకీయ నాయకులు ఎన్నికలలో గెలవడానికి ఎన్నో వాగ్దానాలు చేస్తారు, గెలిచిన తర్వాత ఆ వాగ్దానాలను నెరవేర్చడంలో వాయిదాల మీద వాయిదాలు వేస్తూ ఉంటారు. కొందరైతే తాము ఇచ్చిన వాగ్దానాల గురించి మర్చిపోతారు. అంటే ఒడ్డు దాటే దాకా ఓడ మల్లన్న ఒడ్డు దాటినాక బోడి మల్లన్న అన్నట్లు వ్యవహరిస్తారు. కానీ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో ఒక వార్డ్ మెంబర్ ఇందుకు భిన్నంగా వ్యవహరించినాడు. తాను ఎన్నికల లో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, అ వార్డులో నాలుగవ వార్డు మెంబర్ సట్ల శంకర్ బోరు వేయించినాడు. ఇచ్చిన హామీని మరిచిపోతున్న ఈ రోజుల్లో, హామీని గుర్తుపెట్టుకుని ఇంత త్వరగానెరవేర్చిన సట్ల శంకర్ ను మస్కాపూర్ గ్రామ సర్పంచ్ దొనికేని లక్ష్మి, ఉపసర్పంచ్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల ప్రెసిడెంట్ దొనికేని దయానంద్, మాజీ ఉపసర్పంచ్ ధోనికేని సాగర్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు అభినందించినారు.



# నిర్మల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వృద్ధుల రక్షణ కోసం కార్యక్రమం**



**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా సోన్ మండలం న్యూవెల్మల్ గ్రామంలో ఈరోజు చలి తీవ్రత విపరీతంగా ఉండడం వల్ల వృద్ధుల రక్షణ కోసం దుప్పట్ల పంపిణీ కార్యక్రమంను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వందమంది వృద్ధులకు చలి నుండి రక్షణ కోసం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో సర్పంచ్ రాచకొండ సాగర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఇతర వార్డు మెంబర్స్, మాజీ వైస్ ఎంపీపీ నాగయ్య కృషి చేయడం జరిగింది. ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు న్యూ వెల్మల్ గ్రామంలో నిర్వహిస్తామని గ్రామానికి కావలసిన సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేస్తామని, మెడికల్ క్యాంపులను త్వరలోనే నిర్వహిస్తామని ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్ సభా ముఖంగా చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మేకల శ్రీనివాస్ యాదవ్, సెక్రటరీ సురేష్, ఇతర సీనియర్ లయన్స్ మెంబర్స్ గంగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, పరమేశ్వర్ పాల్గొనడం జరిగినది.

**తెలంగాణ ధూంధాం కళాకారుడికి ప్రశంస పత్రం**

## అందజేసిన జిల్లా విద్యాధికారి

**సారంగాపూర్, డిసెంబర్ 30:** విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల వైజ్ఞానిక్ జిల్లాస్థాయి ఇన్స్ పైర్ విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా కొండాపూర్ సెయింట్ థామస్ పాఠశాలలో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దరువు భోజన్న డప్పు వాయిద్య కళ నైపుణ్యానికి మెచ్చుకొని జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. దరువు భోజన్న మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, ఇంద్రజాల ప్రదర్శన ద్వారా మూఢనమ్మకాలపైన, కరోనా సమయంలో చేసిన కార్యక్రమాల్లో అప్పటి కలెక్టర్ ముషరాప్ అలీ, అడిషనల్ కలెక్టర్ ల చేతుల మీదుగా అవార్డు పొందిన నాకు ప్రత్యేకంగా గుర్తుపెట్టుకుని విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ కే వినోద్ కుమార్, డాక్టర్ వెంకటరమణ, విద్యాలయ ఆకాడమీ కోఆర్డినేటర్ రాధిక రెడ్డి, ఏసిజిఈ పరమేశ్వర్, ఎంఈఓ విజయ్ కుమార్, విద్య సంఘం నాయకులు పద్మభూషణ్ గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారులకు నిరంతర విద్యుత్

- ఇంటర్ లింకింగ్ వ్యవస్థతో అంతరాయాలకు చెక్
- ఆదిలాబాద్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వెల్లడి
- ప్రకృతి వైపరీత్యాలు, నిర్వహ ణ సమయంలోనూ నిరంతర సరఫరా
- ఒక సబ్ స్టేషన్ ఆగిపోయినా మరో దాని ద్వారా విద్యుత్ అందజేత
- 33కె.వి.,11కెవి లైన్ లలో ఇం టర్ లింకింగ్ పనులు వేగవం తం



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి)** వినియోగదారులకు నాణ్యమై న, నిరంతరాయ విద్యుత్ సర ఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ నూతన సాంకేతి క మార్పులు చేపడు తోందని ఆ దిలాబాద్ సర్కిల్ సూపెరింటెం డింగ్ ఇంజనీర్ ఆర్. శేషారావు తెలిపారు. ప్రకృతి వైపరీత్యా లు సంభవించినప్పుడు గానీ, అత్యవసర మరమ్మతులు (మెంటనెన్స్) చేపట్టినప్పుడు గానీ విద్యుత్ సరఫరాకు ఆ టంకం కల గకుండా ఉండేందు కు 'ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ ను బలోపేతం చేస్తున్నట్లు ఆ యన వివరించారు. సాధార ణంగా ఏదైనా ఒక సబ్ స్టేషన్ లేదా లైనులో సమస్య ఏర్పడి తే ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ద్వారా ఒక 33/11కెవి సబ్ స్టే షన్ నుండి మరొక 33/11కెవి సబ్ స్టేషన్‌కు ,ఒక 33 కెవి లైన్ నుండి మరొక 33 కెవి లైన్‌కు అనుసంధానం ద్వారా అంతరా యం లేకుండా విద్యుత్ సర ఫ రా అందించవచ్చని తెలిపారు. దీనివల్ల ప్రధాన లైనులో సమ స్య వచ్చినా, వెంటనే ప్రత్యా మ్నాయ లైను ద్వారా వినియో గదారులకు విద్యుత్ సరఫరా ను పునరుద్ధరించడం సులువ వుతుందని ఎస్.ఈ. తెలిపా రు. ఇప్పటి వరకు ఇంటర్ లిం కింగ్ వ్యవస్థ వలన విద్యుత్ అంతరాయ సమయం తగ్గింద ని చెప్పారు. ఆదిలాబాద్ సర్కి ల్ పరిధిలోని మొత్తం 51 33/ 11కెవి సబ్ స్టేషన్లకు , 33 కె వి లైనలలో ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థను చాలావరకు ఇప్పటి కే పూర్తి చేశామని ఆయన చె ప్పారు. మిగిలిన ఇంటర్లింకిం గ్ లైన్ల, సబ్స్టే షన్స్ పనులు కూడా పురోగతి లో ఉన్నాయ ని, దానికి స్పష్టమైన కార్యాచర ణతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. భవిష్యత్తులో విని యోగదారులకు మెరుగైన, నా ణ్యమైన నిరంతర విద్యుత్ కు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఎంత గానో దోహదపడుతుందని ఆ యన స్పష్టం చేశారు.



## ఘనంగా హనుమాన్ కు అయ్యప్ప భక్తుల ఆకు పూజ

**ఖానాపూర్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి )** : మండలం లోని మస్కాపూర్ గ్రామ పంచాయతీలోని గంగయ్య పేట గ్రామంలో అయ్యప్ప స్వాములు ఆంజనేయునికి ప్రత్యేక తమలపాకుల పూజను నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్ప గురుస్వామి కీసర రామచందర్ తో పాటు పలువురు స్వాములు పుష్య మాఘ ఆంజనేయునికి ప్రీతిపాత్రమైన మంగళవారం పూజ నిర్వహిస్తే ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలుగుతాయని హనుమాన్ చాలీసా సుందరకాండ తో పాటు ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించామని గురు స్వామి పిసర చందు స్వామి తెలిపారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కాపూర్ సర్పంచ్ భర్త దొనకని దయానంద్ పూజలో పాల్గొని గ్రామ తరఫున ఆశీర్వాదాలు తి సుకున్నారు కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఏసీబీ వలలో మండల సర్వేయర్

- 7500 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత



**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి ఏసీబీ వలలో మండల సర్వేయర్ బాలకృష్ణ, అసిస్టెంట్ నాగరాజు చిక్కాడు. నిర్మల్ రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ కొండాపూర్ కు చెందిన మేకల చిన్న చిన్నయ్య ల్యాండ్ సర్వే చేసేందుకు 15వేల లంచం డిమాండ్ చేశారు. 7500 చిన్నయ్య ద్వారా సర్వేయర్ బాలకృష్ణ, అసిస్టెంట్ నాగరాజులు డబ్బులు తీసుకుంటూ ఉండగా ఏసీబీ డీఎస్పీ మధు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సర్వేయర్ బాలకృష్ణ, అసిస్టెంట్ నాగరాజులను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు విచారణ నిర్వహించారు. ఏసీబీ కోర్టులో రిమాండ్ చేయనట్లు ఆదిలాబాద్ ఏసీబీ డిఎస్పి మధు తెలిపారు.

## జిల్లాలో యూరియా కొరతా తీర్చాలి

**ఖానాపూర్ డిసెంబర్ 30( ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో యూరియా కొరతతో రైతాంగం రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని రాష్ట్ర బహుజన రైతుకులు సంఘం కార్యదర్శి పసుపుల వెంకన్న ఒక ప్రకటనలో ఆరోపించారు గత వర్షాకాల సీజన్లో ఎడతెరిపి లేని వర్షాల వల్లఅనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని అన్నారు దానికి కేంద్ర ప్రభుత్వం కావాలనే తెలంగాణ రైతాంగాన్ని అనేక ఇబ్బందుల గురి చేసిందని ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సరిపడా యూరియాను అందించాలని బహుజన కూలి రైతు సంఘం డిమాండ్ చేస్తుంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయక మంత్రి ప్రతి జిల్లా కలెక్టర్ల ఆదేశాలు జారీ చేసి రైతందానికి సరిపడ యూరియాను అందించాలని బహుజన కూలి రైతు సంఘం డిమాండ్ చేసింది యూరియా అందించినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని బహుజన కూలి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల వెంకన్న ప్రకటనలో డిమాండ్ చేశారు

# వైభవంగా జంగుబాయి ఉత్సవాలు

**ఉత్సవాలలో పాల్గొన్న ఎంపీ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి) :** కుమురం భీం ఆసిఫాబాద్ జి ల్లాలోని కెరిమెరి మండలం కో ట పరందోలి గ్రామంలో పవిత్ర పుణ్యక్షేత్రం జంగుబాయి ఉత్స వాలు అత్యంత వైభవంగా జ రుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆసిఫా బాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే, ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యుడు గో డం నగేష్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి , అదనపు కలెక్ట ర్ దీపక్ తివారి పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఆదివాసీల ఆరాధ్య దైవం జం గుబాయి అమ్మవారిని దర్శిం చుకుని, ప్రజలందరూ సుఖసం తోషాలతో ఉండాలని ఉత్సవా లకు వచ్చే భక్తులకు ఎటువం టి ఇబ్బందులు కలగకుండా ప కడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ ఎమ్మెల్యే అధికారులకు సూ చిం చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కురాలు మర్సకోల సరస్వతి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణ, పలువురు అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ఆదివాసీ సంఘా ల పెద్దలు, తదితరులు పాల్గొ న్నారు.



## వెల్మల్ లక్ష్మి వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి

**ఖానాపూర్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లాలోని వెల్మల్ గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర గోదా దేవాలయంలో ధనుర్మాసంలో ప్రారంభమైన గోదా దేవి ఆండాళ్ మబ్బున పూజలు ఘనంగా గత 15 రోజులుగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా భక్తులు పాల్గొని గోదా ఆండాళ్ పాశురాలను పఠించి పునీతులయ్యారు మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు మంత్ర రాజ్యం రామకృష్ణ ఆచార్యులు ఉత్తర ద్వారా దర్శనాన్ని కల్పించగా ఆలయ కమిటీ భక్తులకు వసతులు సమకూర్చారు ముక్కోటి ఏకాదశికి సంబంధించిన పూర్తి విషయాలను భక్తులకు అర్చకులు వివరించారు

## ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సహ కార బ్యాంకు క్యాలెండర్ ఆవి ష్కరణ

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (ఎడిసిసి బ్యాంకు) 2026 సంవత్సర క్యాలెం డర్ ను జిల్లా కలెక్టర్ రాజార్షి షా మంగళవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో ఆవి ష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అ భివృద్ధిలో రైతులు, సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అందించడంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కీలక పాత్ర పోషి స్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో బ్యాంక్ సేవలను మరిం త విస్తరించి, ప్రజలకు అందు బాటులో ఉంచాలని సూచిం చారు. బ్యాంక్ అధికారులు 2026 సంవత్సరంలో బ్యాంక్ చేపట్టనున్న కార్యక్రమాలు, సే వల విస్తరణపై కలెక్టర్ కు వివ రించారు. జిల్లా సహకార అధికారి (డిసి ఓ) బి. మోహన్, బ్యాంక్ ఇన్ చార్జ్ సీఈఓ చి. రవి, జనరల్ మేనేజర్ సూర్య ప్రకాష్, డి ప్యూటీ జనరల్ మేనేజర్లు, అ సిస్టెంట్ జనరల్ మేనేజర్లు, ఇతర బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



**మామడ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి):** మామడ మండలం పొన్కల్ గ్రామంలోని సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం తనిఖీ చేశారు. మిగిలి ఉన్న చిన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బ్యారేజీ పూర్తయితే 18 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఆయకట్టు రైతుల కోసం అధికారులు బ్యారేజీ నిర్మాణం, ఆయకట్టు వివరాలను మ్యాపుల ద్వారా వివరించారు.

# ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఆహార భద్రత ప్రమా ణాలను పటిష్టంగా అమలు చేయడంపై సంబంధిత శాఖ లన్నీ సమన్వయంతో పనిచే యాలని జిల్లా కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. మంగ ళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అ ధ్యక్షతన ఆహార భద్రతపై జిల్లా స్థాయి సలహా కమిటీ (డిఎల్ ఏసి) సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఆహార భద్రత అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను 90 రోజుల్లోగా తప్పనిసరిగా పరిష్కరించాలి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశా రు.ఆహార భద్రత అమలులో జిల్లా విద్యాశాఖ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ, సంక్షే మ శాఖలు పరస్పర సహకారం తో సమన్వయంగా పనిచేయా లని సూచించారు. జిల్లాలో ఆ హార భద్రత ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాల కోసం జిల్లా నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొం దించి, దాన్ని పకడ్బందీగా అ మలు చేయాలన్నారు. గత త్రై మాసికంలో ఆహార భద్రతా శా ఖ చేపట్టిన ఎన్ఫోర్స్‌మెంట్ చర్యలు, తనిఖీలపై జిల్లా కలె క్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, బాసర జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ టి. నాయక్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి. ప్రత్యూ ష, తదితర సంబంధిత అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై రవాణా శా ఖ ప్రత్యేక దృష్టి సారించాలి

**సమిష్టి కృషితో జిల్లాలో మాద కద్రవ్యాలను నిర్మూలించవచ్చు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి):** రహదారి భద్రతపై రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించాల నీ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు చేపట్టాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధి కారులను ఆదేశించారు. మం గళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన ర హదారి భద్రతా, మాదక ద్రవ్యా ల నిర్మూలన పై సమీక్ష సమా వేశం నిర్వహించారు. జిల్లా కలె క్టర్ రాజర్షి షా మాట్లాడు తూ, పోలీసు శాఖ, ఆర్&బి శాఖల సమన్వయంతో తనిఖీలు ని ర్వహించి ప్రమాదాలు ఎక్కువ గా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి రంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, స్పీడ్ లేజర్ గన్ ఏర్పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహిం చి రోడ్డు ప్రమాదాలు జరగకుం డా చర్యలు చేపట్టాలన్నారు. పరిమితికి మించి లోడుతో వె ళ్తున్న వాహనాలపై, నిబంధన లు పాటించని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక దృష్టి సారిం చాలని సూచించారు. పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహ న కల్పించడానికి ప్రచార కార్య క్రమాలు చేపట్టాలని అన్నారు. రోడ్ సేఫ్టీ మంత్ 2026లో హె ల్మెట్ ర్యాలీ, ఆటో రిక్షా ర్యాలీ, వైద్య శిబిరాల వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించి వా హనదారులకు, ప్రజలకు అవ గాహన కల్పించాలని అన్నా రు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబం ధనలు పాటించి, ప్రమాద రహి త జిల్లాగా మార్చడానికి జిల్లా యంత్రాంగానికి సహకరించా లని విజ్ఞప్తి చేశారు. పంజాబ్ చౌక్ సమీపంలో రోడ్డు ప్రమా దాలను తగ్గించడానికి వెంటనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చే యాలని మున్సిపల్ కమిషన ర్‌ను ఆదేశించారు. పోలీస్ శా ఖ గుర్తించిన ప్రమాదకర ప్రాం తాలను మరమ్మతులు, భద్రత చర్యలు చేపట్టాలని సుమారు రూ. 33.00 లక్షల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి నివే దిక పంపించడం జరిగిందన్నా రు.

### గుర్తించిన ప్రధాన బ్లాక్ స్పాట్స్

1) గుడిహత్నూర్ ఉట్నూర్ రోడ్డులో మంకాపూర్ వద్ద
2) గుడిహత్నూర్ ఉట్నూర్ రోడ్డులో హర్కాపూర్ వద్ద
3) గుడిహత్నూర్ ఉట్నూర్ రోడ్డులో ఇంద్రవెల్లి శివారులో
4) గుడిహత్నూర్ ఉట్నూర్ రోడ్డులో ఇంద్రవెల్లిలోని ప్రభుద్ధ నగర్ వద్ద
5) గుడిహత్నూర్ ఉట్నూర్ రోడ్డులో పులిమడుగు వద్ద
6) ఉట్నూర్ ఇంద్రవెల్లి రోడ్డు లో పోచమ్మ గుడి వద్ద
7) గుడిహత్నూర్ ఉట్నూర్ రోడ్డులో శంకర్ గూడ వద్ద
8) పాత ఎన్ హెచ్ 7 (వయా వాంకిడి) మహబూబ్ ఘాట్ సెక్షన్ వద్ద
9) ఆదిలాబాద్ తలాయి గూ డ రోడ్డులో హస్నాపూర్ గ్రామం వద్ద

వోల్వో ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జాతీ య రహదారి వెంబడి భీంసరి, చాందాటి తదితర ప్రాంతాల్లోని దాబాల వద్ద లారీలు, ఇతర వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జ రుగుతున్నాయని ఎన్ హెచ్ ఏ ఐ (ఎన్ ఎచ్ ఎఐ), దాబాల యజమానులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, వాహనాలను కే టాయించిన పార్కింగ్ స్థలాల్లో లేదా 'ట్రక్ లే బై' లలో మాత్రమే నిలిపేలా చర్యలు తీసుకున్న ట్లు తెలిపారు. అనంతరం మా దక ద్రవ్యాల నిర్మూలన పై జి ల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, సమిష్టి కృషితో జిల్లాలో మాదకద్రవ్యా లు, గంజాయి నిర్మూలించవ చ్చని అన్నారు. ప్రతి కళాశాల లో పోలీసు, తల్లి దండ్రులు, వి ద్యార్థులు, అధ్యాపకులతో ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పా టు చేసి, విద్యార్థులకు మాద కద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు పై అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తూ చైతన్యపరచాల ని సూచించారు. ఎవరైనా గంజా యి లేదా మాదకద్రవ్యాలతో వ్యసనాలకు అలవాటు పడి బానిసైనట్లయితే వారికి స్థానిక డి అడిక్షన్ సెంటర్లలో చేర్పించి చికిత్స అందించాలన్నారు. జి ల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజా యి పండించిన, వాడిన చట్ట పరమైన కేసులు నమోదు చేప ట్టడం జరుగుతుందని, దళారు ల మాయమాటలు నమ్మి గం జాయి పండించవద్దన్నారు. గంజాయి పండించడం ద్వారా ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధిని కోల్పోతారని, జిల్లా నందు గంజాయి నిర్మూలనకై పటిష్ట మైన నిఘా వ్యవస్థ అమలులో ఉందని, గంజాయి రవాణాకు పాల్పడినట్లయితే చట్ట పరమై న శిక్షలు తప్పవని హెచ్చరిం చారు. 18 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు మద్యం షాపులను నందు మద్యాన్ని, మెడికల్ షాపు నందు ప్రిస్క్రిప్ష న్ లేకుండా నిషేధిత డ్రగ్స్ అం దించకుండా తగు చర్యలను తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎక్సయిజ్ సూ పరింటెండెంట్ హిమశ్రీ, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, ము న్సిపల్, రవాణా, పోలీస్, వి ద్యా, వైద్యం, వ్యవసాయ, ఇత ర సంబంధిత అధికారులు, సి బ్బంది, తదితరులు పాల్గొన్నా రు.



# జనసంద్రంగా మారిన దేవరకోట

**భక్తులతో కిటకిటలాడిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం**

**గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో (దేవరకోట) ఈరోజు ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. ఉదయం 5 గంటలకు స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, అలంకరణ, గావించి, పల్లకి సేవా చేసి మహిళా మాతలు మంగళ హారతులతో స్వామి వారిని ఎదుర్కొని ఉత్తర ద్వారం గుండా లోనికి తీసుక వచ్చి స్వామి వారికి కైంకార్యాలను నిర్వహించి స్వామికి హారతి మంత్రపుష్పం, తదనంతరం ఆలయ ఈవో, చైర్మన్, కమిటీ సభ్యులకు వేద అశీర్వచనం చేసి తీర్థ ప్రసాదం ఇవ్వటం జరిగింది. ఆ తరువాత భక్తులకు దర్శనంకు అనుమతిని ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో ఉత్తర ద్వారం గుండా లోనికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.



**వైకుంఠ ఏకాదశి విశిష్టత ఏమిటంటే**

ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది. ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హెూమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఈ రోజున ముఖ్యమైనవి ఉపవాసం, జాగరణ. అటు తర్వాత జపం, ధ్యానం. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ, తమ కథ విని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరారు. అందుజేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ ఉత్తరద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. తిరువతిలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు. పద్మ పురాణం ప్రకారం విష్ణువునుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువు శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణం చెబుతోంది. ముర అంటే తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చిని జాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం. ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వాకు భోజనం రుచి తెలుస్తుంది. ఈ వైకుంఠ ఏకాదశి కార్యక్రమంలో ఈవో, ఆలయ చైర్మన్, ఆలయ కమిటీ, సభ్యులు, వాలెంటర్స్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి) :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రం లోని మార్వాడీ ధ ర్మశాలలో గల శ్రీ వెంకటేశ్వర ఆలయం ను జిల్లా కలెక్టర్ రా జర్షి షా వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా వారినీ ఆలయ పూజా రి సునీల్ శర్మ,ఈఓ రమేష్ లు శాలువత సత్కరించి స్వాగతం పలికారు, వైకుంఠ ఏకాదశి ప ర్వదినమున వారితో అర్చన చే యించి తీర్థ ప్రసాదాలు అందిం చడం జరిగింది, ఈ కార్యక్రమం లో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి , ప్రముఖ పారి శ్రామిక వేత్తలు మహేష్ కేతన్ , గందే వార్ విలాస్ , ముకేష్ మల్పని , సీనియర్ అసిస్టెంట్ రమణ , తదితరులు పాల్గొ న్నారు.

# స్వామి సన్నిధిలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ప్రజలకు వైకుంఠ ఏకాదశి పర్వ దిన శుభాకాంక్షలు**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి):** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ ఈరోజు ఆదిలాబాద్ పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. వై కుంఠ ఏకాదశి సందర్భంగా ప్ర జలకు శు భాకాంక్షలు తెలియ జేస్తూ, స్వామి సన్నిధిలో పూ జా కార్యక్రమాలు నిర్వహించా రు. జిల్లా ఎస్పీకి కమిటీ సభ్యు లు ఘన సత్కారం చేసి సాగ నంపారు. ఈ కార్యక్రమంలో ఆ దిలాబాద్ పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# దేవరకోటలో అడిషనల్ ఎస్పీ ప్రత్యేక పూజలు

**శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఉపేందర్ రెడ్డి దంపతులు**

**నిర్మల్, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయం లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ దంపతులు ఉత్తర ద్వారం గుండా వచ్చి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా వారినీ ఆలయ పూజారి నవీన్ ఆలయ చైర్మన్ ఆమెడ. శ్రీనివాస్ శాలువత సత్కరించి స్వాగతం పలికారు, వైకుంఠ ఏకాదశి పర్వదినమున వారితో అర్చన చేయించి తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.





## మామడ పీఏసీఎస్ లో యూరియా కొరత

**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా మామడ మండలంలో యాసంగి సీజన్ ప్రారంభంలోనే రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. ఒక్కరి రెండు బస్తాలు ఇవ్వడం, యూరియా సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు సింగిల్ విండో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మామడ పీఏసీఎస్‌కు యూరియా వారం లో ఒక్కసారి మాత్రమే లారీ లోడ్ రావడంతో సరిపడా సరఫరా జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు మంగళవారం సింగిల్ విండో కార్యాలయం వద్ద బారులు తీరారు. యూరియా కొరత కారణంగా మొక్క జొన్న, వరి సాగు పనులు ఆలస్యం అవుతున్నాయని, వెంటనే అదనపు యూరియా సరఫరా చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు. యాసంగి పంటల కీలక దశలో యూరియా కొరత రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని, అధికారులు స్పందించి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గత సర్పంచి ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ కండువా కప్పుకున్న ఇచ్చోడ జీసీసీ మేనేజర్

**మేనేజర్ కు షో కాస్ నోటీసు లు జారీచేసిన ఐటీడీఏ పీవో**

మేజర్ పై బదిలీ వేటు



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి)** గత సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చో డ గిరిజన సహకార సంస్థ బ్రాం చ్ మేనేజరు గులాబ్ సింగ్ బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చే తుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. ఇచ్చోడ మం డలంలోని హీరాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తన దగ్గరి బంధువు గెలుపొందడం తో ఎమ్మెల్యేను కలవడానికి వెళ్లిన ఆ సర్పంచ్ తో పాటు జీసీసీ మేనేజర్ గులాబ్ సింగ్ కు కూడా అక్కడికి వెళ్లగా ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ సర్పంచ్ తోపాటు జీసీసీ మేనేజర్ గు లాబ్ సింగ్ కు కూడా పార్టీ కం డువా కప్పి సన్మానించి నట్లు తెలిసింది. ఎమ్మెల్యే సన్మానిం చిన ఫోటోలు సోషల్ మీడి యాలో వైరల్ కావడంతో ఈ విషయం బయటకు పొక్కడం తో కొందరు ఇచ్చోడ జీసీసీ మేనేజర్ గులాబ్ సింగ్ పై ఐటి డిఏపిఒ తో పాటు గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరె క్టర్ కు ఫిర్యాదులు చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వ చ్చింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ఎ మ్మెల్యేతో కండువాతో పాటు శాలువా కప్పుకున్నారని వచ్చి న ఈ ఫిర్యాదు ఆయనకు ఇటీ వల ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శోకజ్ నోటీసులు జారీ చేసిన ట్లు సమాచారం. 24 గంటల్లో శోకజ్ నోటీసుకు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నట్లు తెలిసిం ది. షోకాస్ నోటీసుకు జీసీసీ మేనేజర్ గులాబ్ సింగ్ ఇచ్చిన సమాధానం కి సంతృప్తి చెంద ని అధికారులు ఆయనను వెం టనే ఇక్కడి నుండి బదిలీ చేసి నట్లు తెలుస్తోంది. ఇచ్చోడ జి సిసి మేనేజర్ గా పని చేసిన గులాబ్ సింగ్ ను ఉట్నూర్ డి విజన్ సహకార కార్యాలయా నికి సూపర్డెంట్ గా బదిలీ చే స్తూ ఉత్తర్వులు జారీ అయిన ట్లు తెలిసింది. గత సర్పంచి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎ మ్మెల్యే తో శాలువా, కండువా కప్పుకున్నందుకే ఆయనకు ఉ న్నతాధికారులు బదిలీ వేటు వేసి చర్యలు తీసుకున్నట్లు స మాచారం.

# జిల్లా పరిధిలో చైనా మంజా పూర్తిగా నిషేధం

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి):** జిల్లా పరిధిలో చైనా మంజా పై పూర్తిగా నిషేధం ఉన్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ఒక ప్రకటనలో తెలిపా రు. రాష్ట్ర ప్రభుత్వం చైనా మం జాపై నిషేధం విధించిన నేప థ్యంలో, నిబంధనలకు విరు ద్ధంగా చైనా మంజాను విక్ర యించినా, వినియోగించినా లే దా దాని వల్ల ఎవరికైనా ప్రమా దం సంభవించినట్లయితే సం బంధిత వ్యక్తులపై చట్టపరమై న చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే సం క్రాంతి పండుగను దృష్టిలో ఉం చుకుని, జిల్లా పోలీసుల ఆధ్వ ర్యంలో ప్రత్యేక తనిఖీలు చేస్తా రని తెలిపారు. ఇప్పటివరకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ పరిధిలో ఐదు కేసు లు నమోదు చేసినట్లు తెలిపా రు. నైలాన్, సింథటిక్ దారాల తో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలి గించడంతో పాటు, సాధారణ ప్రజలు, వాహనదారులు, పక్షు లకు ప్రాణాపాయం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నా లో రు. చైనా మంజాతో గాలి పటాలు ఎగురవేసే సమయం లో గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, గాలి పటాలు ఎగురవేసే వ్యక్తులు సై తం తీవ్రంగా గాయపడిన ఘట నలు ఉన్నాయని తెలిపారు. ఈ కారణాల వల్లనే చైనా మం జాపై పూర్తిస్థాయి నిషేధం వి ధించబడిందని అన్నారు. చైనా మంజా విక్రయాలు, వినియో గం పై పర్యావరణ పరిరక్షణ చట్టం %-% 1986 ప్రకారం కేసు లు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్క డా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీ సుకుంటామని స్పష్టం చేశారు. ఎవరైనా చైనా మంజా విక్రయి స్తున్నట్లు లేదా వినియోగిస్తున్న ట్లు గమనించినట్లయితే వెంట నే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సోమవారం నిబంధనలు అతి క్రమించి చైనా మాంజాను అ మ్ముతున్నటువంటి కూరగాయ ల శ్రీనివాస్ అనే వ్యక్తిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేసి రిమాండ్ కు తర లించడం జరిగిందని తెలిపా రు. మూడు రోజుల్లో ఆదిలా బాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టే షన్ పరిధిలో ఐదు కేసులు న మోదు అయినట్లు, ఐదు కేసు లలో 30 వేల విలువగల 40 చైనా మంజ చేరకాలను స్వా ధీనం తెలుసుకోవడం జరిగింది అని తెలిపారు.నిబంధనలకు అతిక్రమించిన వారిపై చట్ట ప్ర కారం కఠిన చర్యలు ఉంటాయ ని హెచ్చరించారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుకోవాలి

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 సాయంత్రం నుంచి నూతన సంవత్సరం వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. యువత చట్ట నిబంధనలకు లోబడి, ఇతరులకు ఇబ్బంది కలగకుండా వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా జిల్లా పోలీస్ వ్యవస్థ పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిని గుర్తించి వారి వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్పీడ్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలు చట్ట విరుద్ధమని, ఇలాంటి వాటికి పాల్పడితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారిపై మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులపై కూడా



కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతులు లేవని, రోడ్లపై కేక్ కటింగ్, టపాకాయలు వెలిగించడం, బైక్ రేసింగ్ చేయడం నేరమని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఈవెంట్లు, ప్రోగ్రామ్‌లు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు నాతరి స్వామి

మంచిర్యాల/బెల్లంపల్లి , 30, డిసెంబర్ ( ప్రజా జ్యోతి): క్రీడలకు తమ కాంగ్రెస్ పార్టీ తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు నాతరి స్వామి తెలిపారు . క్రికెట్ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఏ.ఎం.సీ మైదానంలో నిర్వహించిన క్రికెట్ లీగ్ టోర్నమెంటులో ఎం.ఎం.సీ.ఏ రైడర్స్ జట్టు గెలుపొందింది. ఫైనల్ పోటీలో ఎం ఎం సి ఏ రైడర్స్ జట్టు ఎం ఎం సి ఏ బ్లాస్టర్ జట్టును ఓడించింది. 18 ఓవర్ల మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన బ్లాస్టర్స్ జట్టు 16 ఓవర్లలో 93 పరుగులు చేసి ఆల్ అవుట్ కాగా రైడర్స్ జట్టు 16 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసి విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా అభి,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా శ్రీకాంత్ ఎంపిక అయ్యారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కెరీర్ గ్రూపు చైర్మన్ గడ్డం రాజేష్ గౌడ్ తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ మంచిర్యాల



జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్, కో ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, ఎస్ జి ఎఫ్ జోనల్ సెక్రెటరీ గోపాల్, ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్,పి.డి బాబురావు, క్రికెట్ అకాడమీ కోచ్ దేవిడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎంపైర్లుగా గౌతం,హరీష్,దుర్గయ్య కామెంటేటర్ గా దినేష్ వ్యవహరించారు.

# వివేకానంద పాఠశాలలో అట్టహాసంగా 'ఫుడ్ ఫెస్టివల్'



**జన్నారం,డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం కలమడుగు స్థానిక వివేకానంద పాఠశాల ప్రాంగణం రంగురంగుల వంటకాలు, నోరూరించే సువాసనలతో సందడిగా మారింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి మరియు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడానికి పాఠశాల యాజమాన్యం శనివారం 'ఫుడ్ ఫెస్టివల్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. సందడిగా మారిన పాఠశాల ప్రాంగణం ఈ కార్యక్రమంలో ప్రాథమిక తరగతి నుండి ఉన్నత తరగతి విద్యార్థుల వరకు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఇళ్ల నుండి రకరకాల సంప్రదాయ మరియు ఆధునిక వంటకాలను స్వయంగా తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించారు. వంటకాల వైవిధ్యం ప్రదర్శనలో విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సంప్రదాయ వంటకాలు: పులిహోర, చక్రపొంగలి, గారెలు, మరియు వివిధ రకాల పిండివంటలు.

ఆరోగ్యకరమైన ఆహారం: చిరుధాన్యాలతో చేసిన రాగి ముద్దలు, జొన్న రొట్టెలు, మొలకెత్తిన విత్తనాలు మరియు ఫ్రూట్ సలాడ్స్.

**అతిథుల ప్రశంసలు**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ గౌడ్, విద్యావేత్త శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ.. "వంట చేయడం అనేది ఒక కళ మాత్రమే కాదు, అది విద్యార్థుల్లో క్రమశిక్షణను, బృంద పనిని (%టముఎషశీతీని%) పెంపొందిస్తుంది. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు తెలుసుకోవాలి" అని పేర్కొన్నారు.తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులు చేసిన వంటకాలను రుచి చూసి, వారి ప్రతిభను అభినందించారు. విద్యార్థులు తాము తయారు చేసిన వంటకాలలోని పోషక విలువల గురించి వివరించడం విశేషం. ముగింపులో ఉత్తమ వంటకాలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# పట్టణంలో ప్రత్యేకంగా 15 డ్రం క్ అండ్ డ్రైవ్ చెక్పోస్ట్లఏ ర్పాటు

**నూతన సంవత్సర వేడుకలలో డీజే లకు అనుమతులు లేవు**

**అనుమతులు లేనిదే బహిరంగ ప్రోగ్రాములు, ర్యాలీలు, ఈ వెం ట్స్ నిర్వహించరాదు**

**ఫామ్ హౌస్ లు, రిసార్టులు ని బంధనలకు లోబడి వ్యవహ రించాలి**

**డ్రంక్ అండ్ డ్రైవ్ పట్టుబడ్డ వాహనాలు, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రై వింగ్ చేసిన వాహనాలు సీజ్**

**మైనర్ డ్రైవింగ్ చేసిన తల్లి దండ్రులపై కేసులు తప్పవు**

**రోడ్లపై కేక్ కటింగ్ లు, టపాకా యలు వెలిగించడం, బైక్ రేసిం గ్ లు చేయడం చట్ట ప్రకారం నేరం, చర్యలు తప్పవు**

**బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు గురి చేసే వారిపై చర్యలు తప్ప వు**


**పోలీసు అనుమతులు లేనిదే స్పీకర్లను, సౌండ్ బాక్సులను ఏర్పాటు చేయవద్దు : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** జిల్లావ్యాప్తంగా 31 డిసెంబర్ రాత్రి వేడుకలను ప్రశాంత వా తావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు, ప్రజలు పో లీసులు సూచించినటువంటి సూచనలను పాటించాలని ఒ క ప్రకటన ద్వారా తెలియజేశా రు. 31 రాత్రి, నూతన సంవ త్సరం సందర్భంగా యువత ప్రశాంత వాతావరణంలో నిబంధనలకు లోబడి వేడుకల ను నిర్వహించుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించ కుం డా వేడుకలు నిర్వహణ చేపట్టాలని తెలిపారు. శాంతి భద్ర తల సమస్యలు తలెత్తకుండా జిల్లా పోలీసు వ్యవస్థ పటిష్ట మైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 30 డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్పోస్టుల ను ఏర్పాటు చేస్తున్నట్లు, ము ఖ్యంగా పట్టణంలో 15 చెక్పో స్టులను ఏర్పాటు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారి వాహ నాలు సీజ్ చేస్తూ, వారిపై చర్య లు తీసుకోబడతాయని తెలి పారు. వాహనదారులు రాంగ్ సైడ్ డ్రైవింగ్, రేష్ డ్రైవింగ్, స్పీడ్ రేసింగ్ లాంటివి చట్ట విరుద్ధమని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపినట్లు అయితే వారిపై, వారి తల్లిదండ్రులపై కేసులు తప్పవని హెచ్చరించా రు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజే లకు అనుమతులు లేవని, నూతన సంవత్సరం సంద ర్భంగా రోడ్లపై కేక్ కటింగ్ లు చేస్తూ ఉన్న వారిపై చర్యలు




తప్పవని హెచ్చరించారు. ఇళ్ల పై సౌండ్ బాక్స్ లతో, మైక్ సి స్టంలతో వేడుకలను నిర్వహిం చేవారు. కచ్చితంగా పోలీస్ అనుమతులను తీసుకోవా ల్సిందని సూచించారు. అను మతులు లేనిదే ర్యాలీలు, సభ లు, సమావేశాలు, ఈవెంట్లు, ప్రోగ్రామ్లను నిర్వహించరాదని, జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని తెలి పారు. ఎలాంటి ప్రైవేటు ఈ వెంట్లను నిర్వహించాలన్న వా రు ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖ అనుమతులను తీసుకోవాలని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో టపాకాయలు వెలి గించరాదని తెలిపారు. యువ త నిబంధనలకు లోబడి వ్యవహరించాలని పట్టణాల్లో రేసిం గ్ లో చేస్తూ పట్టుబడితే పోలీసు చర్యలు తప్పమన్నారు. ప్ర తి మండల పరిధిలో ఒకే విధ మైన నిబంధనలు ఉంటాయని తెలిపారు.

# ఇచ్చోడ జిసిసి మేనేజర్ గా జాదవ్ రమేష్



**ఇచ్చోడ, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి):** గిరిజన సహకార సంస్థ ఇచ్చో డ బ్రాంచ్ మేనేజర్ (ఎఫ్ ఏసి) గా జాదవ్ రమేష్ నియమితు లయ్యారు. ఈ మెరకు గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరె క్టర్ సోమవారం ఉత్తర్వులు జా రీ చేశారు. ఈమెరకు ఆయన మంగళవారం మేనేజర్ గా బా ధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు రమేష్ కు పూల గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలి యజేశారు. జాదవ్ రమేష్ గత కొంతకాలం నుంచి ఇచ్చోడ జిసిసి కార్యాలయంలోని అ కౌంటెంట్ గా పని చేస్తున్నారు. గతంలో ఉన్న మేనేజర్ గులా బ్ సింగ్ పై బదిలీ వేటు వేయడం వల్ల రమేష్ కు పదోన్నతిని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశా రు.

# తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**మంచిర్యాల, 30, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ,ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని అదీ కూడా కానీ చట్టానికి లోబడి మాత్రమే జరుపుకోవాలని పోలీస్ శాఖ తరపున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు .డిసెంబర్ 31వ రాత్రి 10 గంటల నుంఛి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించబడుతుందని డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, బైండ్ఓవర్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. .రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణతో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించబడుతుందన్నారు .ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలి. కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి ఉండదని, అలాగే వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది నియామకం తప్పనిసరి అని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్కెస్ట్రా, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధించబడింది. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వము అనుమతించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని, డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుంఛి నిర్వహించే స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్‌లో మద్యం సేవించి నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపిన వారిని అదుపులోకి తీసుకొని వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, బైండ్ఓవర్ వంటి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారని, ముఖ్యంగా యువతపై ఏదైనా కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాల కోసం వీసాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత మద్యం సేవించకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## చున్నంబట్టి వాడ అభయాంజనేయ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుక



**మంచిర్యాల, 30, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల చున్నంబట్టి వాడ శ్రీ రాజరాజేశ్వర కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .చున్నంబట్టివాడ ప్రజలందరూ వచ్చే నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ వార్డు అభివృద్ధి త్వరగా జరగాలని కోరుకుంటూ మొక్కుకున్నారు .ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నస్పూర్ జోన్ 38 వ డివిజన్ కార్పొరేషన్ చున్నంబట్టివాడ బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులు, న్యాయవాది కుమారస్వామి ఆడెపు కాలని వాసులు రేగిచెట్టి బాపు , బోగే రామదాసు , రమేష్ రెడ్డి ,చిలుక మధుకర్ తదితరులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో గాయకుడు సిరికొండ బోసు గారు పాల్గొని భక్తి పాటలు ఆలపించారు

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంలో పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో పాఠ్యాంశాలు బోధించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయాలి




**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.త్రివేణి, రాజేందర్ మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఫిబ్రవరి నుంచి నవంబర్ వరకు 8 నెలల వేతనాలు, జూలై నుంచి నవంబర్ వరకు 5 నెలల కోడిగుడ్ల బిల్లులు, అక్టోబర్%-%నవంబర్‌కు సంబంధించిన 2 నెలల మెస్ చార్జీలు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పిల్లలకు సమయానికి భోజనం అందించేందుకు తమ వద్ద ఉన్న నగదు, ఆభరణాలను కూడా షావుకార్ల వద్ద తాకట్టు పెట్టాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్కెట్లో ఒక కోడిగుడ్డు ధర రూ.8 నుంచి రూ.9 వరకు ఉండగా ప్రభుత్వం మాత్రం రూ.6 మాత్రమే కేటాయిస్తోందని తెలిపారు. కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి లేదా ప్రభుత్వమే నేరుగా పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికులకు గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. ఇటీవల కౌటాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన కార్మికులను అకారణంగా విధుల నుంచి తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేవలం వ్యక్తిగత ఆరోపణల ఆధారంగా, క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరపకుండా కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్యామ్‌రావ్ డబ్బులు అడగగా ఇవ్వనందుకు కక్షసాధింపుగా తప్పుడు ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని పాఠశాల విద్యార్థులు కూడా స్పష్టం చేస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రూ.10,000 వేతనం హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఏఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెలిశాల కృష్ణమాచారి, జిల్లా కార్యదర్శి పాగిడి పాయ, మండల నాయకులు రూప మడావి, చంద్రకళ, స్రవంతి, అనసూయ, ప్రణీత, బాగుబాయి, లక్ష్మి, ఊర్మిళ, శ్యామల, సమత తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన బిజెపి నాయకులు

**మంచిర్యాల, 30, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** లక్షెటిపేటలో భగత్ సింగ్ నగర్ వద్ద ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఆటో ప్రమాదం గురి అయి పలువురు విద్యార్థులకు గాయాలు సంఘటనలో వారిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు ఆసుపత్రికి వెళ్లి ఆ విద్యార్థులను పరామర్శించారు . బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ ఎర్రబెల్లి సూచన మేరకు జోన్ అధ్యక్షుడు అమీర్ శెట్టి రాజు,నాయకులు విద్యార్థుల వద్దకు వెళ్లి పరామర్శించారు. జరిగిన విషయాన్ని తెలుసుకొని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆర్ఎంవో భీష్మ ను కోరారు ఆర్ఎంవో సానుకూలంగా స్పందించి మెరుగైన చికిత్స అందేలా చూస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా విద్యార్థులను పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో హాజీపూర్ మండల్ అధ్యక్షుడు గడ్డం స్వామి రెడ్డి, జోనల్ జనరల్ సెక్రెటరీలు బింగి సత్యనారాయణ, చిరంజీవి, బిజెపి నాయకులు విష్ణు, సాయి, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి పర్వదిన ఉత్తర ద్వార దర్శనంశలో పాల్గొన్న మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సుధమల్ల హరికృష్ణ దంపతులు



**మంచిర్యాల, 30, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని శ్రీ దేవి భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుమలగిరి కాలనీలో ఈ ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా పూజ కార్యక్రమంలో మున్సిపల్ ఆజీ కౌన్సిలర్ సుధమల్ల హరికృష్ణ గాయత్రి దంపతులు పాల్గొని పూజలు చేశారు . ఉత్తర ద్వార దర్శనం లో ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపల్లి అశోక్, విజయబాబురావు, శ్రీనివాసరెడ్డి, చిత్తారి తిరుపతి, చిరంజీవి, పులికొండ రమేష్, ప్రమోద్ రెడ్డి, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**జన్నారం,డిసెంబర్30(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం కలమడుగు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . సైబర్ నేరాలు ఇన్సూరెన్సు బ్యాంకు ద్వారా కలిగే లాభాలు తదితర అంశాలపై మేనేజర్ కుమారస్వామి ఖాతాదారులకు అవగాహన కల్పించారు. రైతులకు, ఖాతాదారులకు, వ్యాపారస్తులకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సహకారాలు అందించేందుకు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలమడుగు గ్రామ సర్పంచ్ బొంతల నాగమణి, గౌరవ అధ్యక్షుడు మల్లేష్, కార్యదర్శి వినోద్ , బ్యాంక్ క్యాషియర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోతల వంకతో ఆసుపత్రుల దోపిడీ

**మంచిర్యాలరూరల్ డిసెంబర్30(ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లు,మేటర్నిటీ దవఖానాలు,మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు కలుపుకొని గైనకాలజిస్టు 32 మంది వైద్యులు ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు.మంచిర్యాల పట్టణంలోని ప్రైవేట్ మేటర్నిటీ మరియు నర్సింగ్ హోమ్,మల్టీ సూపర్ స్పెషలిటీ నిర్వాహకులు ధనార్జనే ధ్యేయంగా మార్చుకుని అమాయక గర్భిణీలను ఆర్థికంగా దోచుకుంటున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.అవసరం లేకపోయినా పలు సాకులు చెపుతూ 'సీ%-%సెక్షన్ ఆపరేషన్'ల పేరిట ఒక్కో ప్రసవానికి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్టు సమాచారం.కొత్త భవనాలు, ఆకర్షణీయ రంగులు, అధునాతన సౌకర్యాలు ఉన్నాయంటూ మాయమాటలతో ప్రజలను ఆకర్షిస్తున్న కొన్ని బడా ప్రైవేట్ ఆసుపత్రులు,వాస్తవానికి గర్భిణీలను భయపెట్టి ఆపరేషన్‌ల వైపు నెట్టేస్తున్నాయన్న విమర్శలు ప్రజలు వ్యక్తపరుస్తున్నారు . జనవరి నుంచి నవంబర్ వరకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగిన సీ%-%సెక్షన్ ఆపరేషన్‌ల గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి.బర్త్ రూట్స్ %-% 402, నందిని మేటర్నిటీ అండ్ నర్సింగ్ హోమ్%-%359, శ్రీలత నర్సింగ్ హోమ్%-%449, శ్రీసత్య విజయ ఆర్థో అండ్ మేటర్నిటీ హాస్పిటల్%-%291,శ్రీనివాస మేటర్నిటీ హోమ్%-%179,శ్రీ రామ మేటర్నిటీ హోమ్ %-% 150, ఆర్వెచ్‌ఎస్ ఆసుపత్రి %-% 123, సుగుణ డెంటల్ ఆసుపత్రి%-%140,స్వాతి నవీన్ మేటర్నిటీ అండ్ ఈ.ఎన్.టి ఆసుపత్రి %-% 128గా నమోదయ్యాయి. ఈ ఆసుపత్రులలో నెలవారీగా జరిగిన ప్రసవాల్లో దాదాపు 80 శాతానికి పైగా సీ%-%సెక్షన్ ఆపరేషన్‌లే జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సహజ ప్రసవాలకు అవకాశం ఉన్నప్పటికీ ఆపరేషన్‌లే తప్పనిసరని చెబుతూ గర్భిణీలపై మానసిక ఒత్తిడి తెచ్చి డబ్బులు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మంచిర్యాల నగరంలో మాతా%-%శిశు ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో ఉండగానే గర్భిణీలు ప్రైవేట్ ఆసుపత్రుల వైపు మొగ్గు చూపడం ఎందుకు అన్నది సమాధానం లేని ప్రశ్నగా మారింది. ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలు కొంత మేర విఫలమవుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ మాతా%-%శిశు ఆసుపత్రిలో ఉచిత రక్తపరీక్షలు,అవసరమైన వైద్య సేవలు అందించడమే కాకుండా ప్రసవం అనంతరం తల్లి, శిశువుకు పీడియాట్రిషన్ ఆధ్వర్యంలో సమగ్ర చికిత్స అందిస్తున్నారు.అయినా ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రైవేట్ మేటర్నిటీ ఆసుపత్రులపై కఠిన పర్యవేక్షణ, సీ%-%సెక్షన్ ఆపరేషన్‌లపై సమగ్ర విచారణ జరపాలని,గర్భిణీలను దోపిడీ నుంచి రక్షించాలని ప్రజలు, మహిళా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. మేము మాఅధికారులం అందరం కలిసి ప్రైవేట్ మేటర్నిటీ ఆసుపత్రుల పై నిఘా పెంచాం.గర్భిణీలకు అధిక డెలివరీలు నిర్వహిస్తున్న వైద్యులకు నోటీసులు అందించాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్యశాఖఅధికారి ఎస్.అనిత

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

**మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన**

**మంచిర్యాల, 30, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో మంగళవారం యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించారు . ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహ ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని, కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవోలో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలని కోరారు గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని



పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జె అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు. లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక కూడా హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.



# బంబారా గ్రామపంచాయతీ దిశ మోడల్ స్కూల్‌లో వంటగది భూమి పూజ

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి:** బంబారా గ్రామపంచాయతీ పరిధిలోని దిశ మోడల్ స్కూల్‌లో వంటగది నిర్మాణానికి సర్పంచ్ కృష్ణాజీ, ఉపసర్పంచ్ జాడే సంతోష్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శుభకార్యాలతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణాజీ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామపంచాయతీ లక్ష్యమని తెలిపారు. వంటగది నిర్మాణంతో మధ్యాహ్న భోజన పథకం మరింత సమర్థవంతంగా అమలవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ దేవరావు, మోసిన్ ఈ.సీ, ప్రభాకర్ టీ.ఏ, రామకృష్ణాచారి, పంచాయతీ సెక్రటరీ దుర్గం ధర్మయ్యతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లా స్థాయి సమన్వయ సమావేశం

**మంచిర్యాల, 30, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఆపరేషన్ స్మైల్- %ఃxx% కు సంబంధించిన సంబంధిత విభాగాల (డి డబ్ల్యూ ఓ, డిసిపియూ, సి డబ్ల్యూసి, కార్మిక, ఆరోగ్య, విద్యా శాఖల) అధికారులు, పోలీస్ సిబ్బంది తో డీసీపీ కార్యాలయంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ అధ్యక్షతన, అదేవిదంగా పెద్దపల్లి జోన్ పరిధి పెద్దపల్లి ఏసీపీ కార్యాలయం లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశంను మంగళవారం నిర్వహించారు . రామగుండం పోలీస్ కమిషనరేటు పరిధిలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్, పెద్దపల్లి జోన్ పెద్దపల్లి, గోదావరిఖని సబ్ డివిజన్ ల పరిధిలో 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన బాలురు, బాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం సేకరించి వారి తల్లిదండ్రులకు అప్పగించి వారికి కౌన్సిలింగ్ చేయాలన్నారు . బాలకార్మికులను, భిక్షాటనలో ఉన్న పిల్లలను, వదిలివేయబడ్డ పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించి, బలవంతంగా భిక్షాటన చేయించిన వారికి, వెట్టి చాకిరి చేయించిన వారిపై తగిన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అందుకోసం ప్రత్యేకంగా జనవరి 1 నుండి జనవరి 31 వరకు ప్రత్యేకంగా " ఆపరేషన్ స్మైల్ - %ఃxశ్రీ% కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు . ప్రత్యేకంగా డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ స్థాయి అధికారిని నియమించి, తన క్రింద నలుగురు సిబ్బంది, ఒక మహిళా కానిస్టేబుల్ నియమిస్తామని, వారు సేకరించిన సమాచారం పోలీస్ కమిషనర్ పరిధిలో పూర్తి స్థాయి సమాచారం సేకరించి అ విషయాన్ని హైదరాబాద్ లోని మహిళా భద్రతా విభాగం అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ప్రజలకు తప్పిపోయిన బాలురు,బాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం ఇవ్వాలని, బాలకార్మికులను గురించి ఎలాంటి సమాచారం ఉన్నట్లయితే వారు ఈ దిగువ తెలియ జేయబడిన ఫోన్ నెంబర్లకు సమాచారం అందించగలరు.



## ప్రకృతి సౌందర్యం కాపాడుతూ జంగుబాయి పుణ్యక్షేత్ర అభివృద్ధికి కృషి చేస్తాం:సుగుణక్క

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కోట పరందోలి సమీప అటవీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీల ఆరాధ్య దైవం జంగుబాయి పుణ్యక్షేత్రాన్ని మంగళవారం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సందర్శించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర పాండర్‌కోవడ ఎమ్మెల్యే తొడసం రాజు, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే కోవాలక్ష్మి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేతో కలిసి ఆదివాసీల ఆచార సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో ఉన్న జంగుబాయి గుహలోకి వెళ్లి దేవతను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, జంగుబాయి దేవత ఆదివాసీలకు అత్యంత ఆరాధ్యమైన దేవత అని, భక్తులు కోరిన కోరికలను నెరవేర్చే మహాశక్తి ఆమెదని పేర్కొన్నారు. ప్రకృతి సహజంగా ఏర్పడిన ఈ పవిత్ర పుణ్యక్షేత్రానికి ఎలాంటి హాని కలగకుండా అభివృద్ధి చేసే అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి



జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం ఆదివాసీలకు అందేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం జంగుబాయి దర్శనానికి రావడం తన ఆనవాయితీ అని, ఈసారి డీసీసీ అధ్యక్షురాలిగా దేవతను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సుగుణక్క తెలిపారు.

## అంగరంగ వైభవంగా జంగుబాయి జాతం

**కెరమేరి డిసెంబర్ 30 ప్రజా జ్యోతి:** జంగుబాయి దేవాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్ అన్నారు. కొమరం భీమ్ జిల్లాలోని కెరమెరి మండలం కోటపరంధోళి గ్రామంలో నిర్వహించిన జంగుబాయి జాతరలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, మహారాష్ట్ర లోని యావత్ మాల్ నియోజకవర్గ శాసనసభ్యులు తొడసం రాజు లతో కలిసి ఆలయ క్షేత్రాన్ని సందర్శించి జంగుబాయి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ పవిత్రమైన పుష్య మాసంలో జంగుబాయి క్షేత్రంలో నిర్వహిస్తున్న జాతరకు తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, తదనుగుణంగా క్షేత్రంలో జాతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జంగుబాయి దేవతను భక్తితో కొలుస్తారని, ప్రకృతి ఒడిలో సహజ సిద్ధంగా జంగుబాయి దేవత కొలువై ఉందని తెలిపారు. గిరిజనులు తమ



సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని, భవిష్యత్తు తరాలకు అందించాలని, వచ్చే రోజులలో జంగుబాయి క్షేత్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రహదారి సౌకర్యం, ఆలయ క్షేత్రం చుట్టూ ప్రహరీ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, త్రాగునీటి వసతి కల్పిస్తామని తెలిపారు. లి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జంగు భాయ్ ఉత్సవాలకు ప్రభుత్వం ద్వారా ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దర్శనానికి వచ్చే భక్తులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానపు గదులు, రహదారి, ప్రహరీ నిర్మాణం, లైటింగ్ ఏర?

## మధ్యాహ్న భోజన పథకం కార్మికుల తొలగింపుకు కారణమైన ఉపాధ్యాయుని పై కఠిన చర్యలు తీసుకోవాలి,

**డిసెంబర్ 30, సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారానికై సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ త్రివేణి రాజేందర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాటశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్లో ఉన్నవేతనాలు, కోడిగ్రుడ్ల బిల్లులు, చెల్లించి కోడిగ్రుడ్లు నేరుగా ప్రభుత్వమే సరఫరా చేయాలని అక్రమతొలగింపులు అరికట్టాలని. గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఎనిమిది నెలల వేతనాలు (ఫిబ్రవరి నుండి నవంబర్ వరకు)కోడిగ్రుడ్ల బిల్లులు (జూలై నుండి నవంబర్ వరకు 5నెలలు మెస్ చార్జీలు అదే విధంగా (అక్టోబర్ నుండి నవంబర్ వరకు)2 నెలలు బిల్లులు పెండింగ్లో ఉండడం వలన కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బంది లకు గురవతున్నారని అన్నారు. తమ ఒంటిపై ఉన్న సొమ్ములను సైతం షావుకారుల దగ్గర తాకట్టుపెట్టి పిల్లలకు సమయానికి వంటలు చేస్తున్నారని అన్నారు. అప్పుల ఊబిలో చిక్కుకొని సతమతమవుతున్నారని. తాకట్టుపెట్టడం వలన సకాలంలో వేతనాలు రాకపోవడంతో సొమ్ములను వడ్డీకి షావుకారులు అమ్ముకుంటున్న పరిస్థితి ఉందని దీంతో ఇంట్లో భార్య భర్తల ఇద్దరి మధ్య గొడవలు ఏర్పడుతున్నా యని అన్ని తట్టుకొని పిల్లలకు సమయానికి వంటలు చేస్తున్నా రని ఒకపైపు ధరలు ఆకాశాన్నం టుతున్నా ఒక కోడి గ్రుడ్డుకు ధర 8–9 రూపాయల వరకు ఉందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చేది 6 రూ"లు మాత్రమే కాబట్టి కోడి గ్రుడ్డకు అధనంగా బడ్జెట్ కేటాయించాలని లేని పక్షంలో ప్రభుత్వమే పాటశాలలకు కోడిగ్రుడ్లను సరాఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మధ్య కాలంలో కౌటాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో మిడ్డేమీల్స్ వర్కర్ల పై వచ్చిన అభియోగాల ఆధారంగా ఉన్నత అధికారులు మిడ్డి మీల్స్ వర్కర్స్ ను విధుల నుండి బహిష్కరించినట్లు ఆదేశాలు జారిచేశారని. వాస్తవంగా మధ్యాహ్న భోజన కార్మికులపై గతంలో ఎన్నడు పాటశాలలో ఏ విషయంలో కూడ తప్పులు చేసినట్లులేదని ప్రవర్తనా విధానం బాగుంటుందని ఉపాధ్యాయులు విద్యార్థులు చెబుతున్నారు.



## ఖిరిడి లో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

**వాంకిడి,డిసెంబర్ 30( ప్రజా జ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలోని ఖిరిడి గ్రామపంచాయతీలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఖిరిడి గ్రామ సర్పంచ్ సెడ్మాకి అమృత గారు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, పాల్గొని పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామస్తులు మాజీ సర్పంచ్ సెడ్మాకీ అంబారావు , మొహర్లె సంతోష్ , రెగ్గలా వెంకటేష్, నానవేని రాజయ్య, రామగుండం శంకర్, వసకే తుకారాం , వసకే శ్రీకాంత్, వసకే సాయిరాం , వసకే భీంరావు , అదే శ్రీకాంత్, అదే రవి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.

## వనదర్శిని కార్యక్రమంలో పాల్గొన్న సిర్పూర్(టి)ఏసఅర్ ఈడెన్

**డిసెంబర్ 30,సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రజాజ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని టిఎస్డబ్ల్యు ఆర్జెసి ఎస్.ఆర్, ఈడెన్ గార్డెన్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను అటవీశాఖ ఆధ్వర్యంలో సిర్పూర్(టి)రేంజ్ పరిధిలోని ఇటుకల పహాడ్ గ్రామ అడవి ప్రాంతంలో నిర్వహించిన వనదర్శిని కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను అటవీకి తీసుకువెళ్లి పర్యావరణ పరిరక్షణలో అడవు లు సంరక్షణ,వన్యప్రాణుల పాత్ర భవిష్యత్తు తరాల కోసం వీటిని కాపాడుకోవాల్సిన అవశ్యకత గురించి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు వివరించి విశ్లేషించి కృపకరించి అవగాహన కల్పించారు. అనంతరం వివిధ రకాల చెట్లు, జంతువుల వివరాలను విద్యార్థులు అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పులి అడుగులను ఆసక్తిగా గమనించి, కనుమరుగవుతున్న జాతీయ జంతువుల ఆవాసాలను కాపాడు తున్నందుకు అటవీ అధికారులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికా రులు మోహన్ రావు, తిరుపతి, అతరుద్దీన్, అక్తర్, తులసీదాస్ నాయక్, బీట్ ఆఫీసర్లు, వాచర్లు ఎస్ఆర్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ , వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

